## క్లుప్తంగా

### ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించొద్దు


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్పీవో

**రామగిరి:** ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని మంథని డీఎల్పీవో తేజావత్ రాంబాబు సూచించారు. మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ సక్రమంగా అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో కాటం భాస్కర్, సర్పంచ్ పల్లె ప్రతిమ, కార్యదర్శి పెండ్లి రమ్య పాల్గొన్నారు.

### టీబీపై అవగాహన పెంచుకోవాలి


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**జూలపల్లి:** క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి సూచించారు. ఈ నెల 24 ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్సకు వచ్చిన వారితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణ అవగాహనతోనే సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కలీమొద్దీన్, హెచ్‌వీ వసంత, ఫార్మాసిస్ట్ రమేశ్, స్టాఫ్‌నర్స్ ఫాతీమా, వైద్య సిబ్బంది ఉన్నారు.

### నష్టపోయిన పంటలను పక్కాగా నమోదు చేయాలి


పంట పరిశీలిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

**సుల్తానాబాద్‌రూరల్:** అకాల వర్షానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులు పక్కాగా నమోదు చేయాలని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల, కొమండ్లపల్లి, గట్టెపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను మంగళవారం ఎంపీపీ, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విజేందర్, అరుణ, ఎంపీటీసీ శంకర్, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజమల్లయ్య, అగ్రికల్చర్ అధికారి ప్రత్యూష, రైతులున్నారు.

### కనీస వేతనాల జీవోను వెంటనే సవరించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**జ్యోతినగర్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని, కనీస వేతనాల జీవోను సవరించకుండా కాలయాపన చేస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాంసాని శంకర్ ఆరోపించారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ రోడ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 25 న గోదావరిఖని చౌరస్తాలో బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, యాకూబ్, నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

### రైస్ మిల్లుల పరిశీలన

**సుల్తానాబాద్:** పట్టణంలోని పూసాల, శాస్త్రినగర్, సుగ్లాంపల్లిలో ఉన్న రైస్ మిల్లులను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మంగళవారం పలు రైస్‌మిల్లు సందర్శన చేసి అకాల వర్షాలకు, రాళ్లకు దెబ్బతిన్న రైస్‌మిల్‌తో పాటు గోదాములను పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వాతి, ఇన్సూరెన్స్ అధికారులు, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నగునూరి అశోక్ కుమార్, చీటీ కేశవరావు, యాజమానులు ఉన్నారు.

# ముగిసిన నూకాంబిక పోచమ్మ జాతర

- అగ్నిగుండ ప్రవేశంతో వేడుకల ముగింపు
- దేశ, విదేశాల నుంచి హాజరైన భక్తులు


బోనాలతో వస్తున్న మహిళలు


పోతరాజుల విన్యాసాలు, బోనాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

**రామగుండం:** అంతర్గాం మండల కేంద్రంలోని బర్మా, కాందిశీకుల ఆరాధ్యదైవం నూకాంబిక పోచమ్మ జాతర మంగళవారం రాత్రి అగ్నిగుండ ప్రవేశంతో ముగిసింది. పదిహేను రోజులుగా పోచమ్మతల్లి మాల లు స్వీకరించిన స్వాములు నిత్య పూజలతో భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. పోతరాజుల విన్యాసాలతో మహిళలు నెత్తిపై బోనాలతో వస్తుండగా, పోచమ్మతల్లి మాలాధారణ స్వాములు శూలాలు, ఘటాలు ఒంటిపై గుచ్చుకొని తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. చివరగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో పలువురు మాలాధారణ స్వాములు నడిచారు. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఉత్సవ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. వేడుకల్లో జెడ్పీటీసీలు ఆముల నారాయణ, కందుల సంధ్యారాణి, సర్పంచ్ కుర్ర వెంకటమ్మ, ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, బీజేసీ సీనియర్ నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ కౌశిక లత, సోమారపు అరుణ్‌కుమార్–లావణ్య దంపతులు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్యగౌడ్, గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్, రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్ ఎస్సైలు బోగె సంతోష్‌కుమార్, బత్తుల శరణ్య అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

### ఉగాది వచ్చిందంటే తల్లి దర్శనం తప్పనిసరి



ఉగాది వచ్చిందంటే నూకాంబిక పోచమ్మ తల్లి దర్శనం చేసుకుంటేనే ఏడాదంతా కుటుంబం సుఖశాంతులతో ఉంటుందని నమ్మకం. నా భర్త పోతరాజు, కుటుంబ సభ్యులందరం బతుకుదెరువు కోసం 21 ఏళ్ల క్రితమే భువనేశ్వర్‌కు మకాం మార్చాం. ఇప్పటికీ తల్లి దీవెనలు మా కుటుంబంపై ఉంటాయని నమ్ముతాం.

– కర్రి కృష్ణవేణి, భువనేశ్వర్, ఒడిశా

### ప్రతి ఏటా అమ్మ దర్శనానికి..



ప్రతీ ఏటా నేను నా కొడుకు కార్తీక్ అండమాన్ నుంచి ఇక్కడికి వచ్చి వెళితే రూ.50 వేలు ఖర్చవుతాయి. మేము అక్కడికి 25 ఏళ్ల క్రితమే బతుకు దెరువు కోసం వెళ్లాం. మా బంధుగణం అంతా అక్కడ ఉంటారు. ఇంత మొత్తంలో ఖర్చయినప్పటికీ అమ్మవారి దర్శనం చేసుకుంటేనే మనసు కుదుటపడుతుంది.

– సిమ్మ అప్పల నర్సమ్మ, కొడుకు కార్తీక్, అండమాన్

# తైబజార్ వేలం వాయిదా


తైబజార్ వేలంలో పాల్గొన్న కాంట్రాక్టర్లు

**సుల్తానాబాద్:** పట్టణంలో తైబజార్ వాయిదా వేసినట్లు ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ముత్యం సునీత ఆధ్వర్యంలో అధికారులు వేలం పాట నిర్వహించారు. 2023–24 సంవత్సరానికి నిర్వహించిన వేలంపాటలో పలువురు కాంట్రాక్టర్లు పాల్గొనగా ప్రభుత్వం నిర్ణయించిన రూ.9 లక్షల 990 వేలకు వేలం పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. పశువులసంత రూ.35,600 లకు కే. సంపత్ కైవసం చేసుకున్నారని మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తెలిపారు. తైబజార్ వేలం పాటను తిరిగి ఈనెల 24 నిర్వహిస్తామని తెలిపారు.ఆసక్తి గల వారు బజార్‌వేలంలో పాటలో పాల్గొ నేవారు ఈనేల 23 సాయంత్రం లోపు కమిషనర్ సుల్తానాబాద్ మున్సిపాలిటీ పేరుపై రూ. లక్ష డీడీ తీసి మున్సిపల్ కారాలయంలో అందించాలని కమిషనర్ తెలిపారు

**కాంట్రాక్టర్లు రింగ్**

తైబజార్ కాంట్రాక్టర్లు రింగ్ కావడంతో వేలంపాట ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే తక్కువ పాడుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. గతంలో మేజర్ గ్రామపంచాయతీ ఉన్నప్పుడే రూ.10 లక్షల వరకు పాట పాడేవారని, ప్రస్తుతం మున్సిపాలిటీలో సుల్తానాబాద్‌తో పాటు పుసాల, సుగ్లాంపల్లి విలీనమై విస్తీర్ణం పెరగడంతో పాటు రహదారి వెంబడి వ్యాపారం సైతం పెరిగిందని అలాంటిది తైబజార్ వేలం అధికంగా పాడకపోవడం కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి


అంగన్‌వాడీ కేంద్రానికి సున్నం వేస్తున్న విద్యార్థులు

**రామగిరి:** విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని శ్రీకొండా లక్ష్మణ్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. నవీన్ కుమార్ అన్నారు. రామగిరి మండలం లొంకకేసారంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం)శిబిరంలో భాగంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శుభ్రం చేసి భవనానికి సున్నం వేశారు. గోడల పైన వివిధ రకాల బొమ్మలను వేశారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒజ్జ ఓదెలు, పంచాయతీ కార్యదర్శి అమల, అధ్యాపక బృందం డాక్టర్ జి. చంద్రశేఖర్, షేక్ షరీఫ్, సిబ్బంది , విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని:** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు చేసిందేమి లేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక ఫైవింక్లయిన్ పట్టణ పరిధిలోని సెక్టార్–2 కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా పోరాటం చేయాలన్నారు. కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలీయంగా ఉంటుందన్నారు. దేశంలో ఏపార్టీకి లేనంతా 60 లక్షల మంది బీఆర్ఎస్ కార్యకర్తలున్నారన్నారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోడ్డు రవీందర్, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, జంజర్ల మౌనిక, బోడ్డు రజిత, రవీందర్, రాకం లత, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, తస్నీం భాను, నాయకులు పాల్గొన్నారు.

**కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ**

నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మితో అండగా ఉంటున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 92 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డివిజన్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

**చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**

**గోదావరిఖనిటౌన్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయణ, మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, మూల విజయారెడ్డి, కార్పొరేటర్ కొమ్ము వేణు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**జేఎన్టీయూ సెక్యూరిటీ గార్డుకు ఉగాది పురస్కారం**

**రామగిరి:** జేఎన్టీయూలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న బియ్యన తిరుపతిని మంగళవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో తిరుపతి ఉగాది పండగ గురించి వర్ణించి కవి గానం చేశారు. దీంతో నిర్వాహకులు తిరుపతిని అభినందించి ఉగాది పురస్కారం అందించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. అబ్దుల్లా,పాల్గొన్నారు.

**ఏసీపీని కలిసిన కార్మిక సంఘం నాయకులు**

**పాలకుర్తి:** కేశోరాం సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్ మంగళవారం పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లిలోని కార్యాలయంలో ఏసీపీతో పాటు పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రదీప్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, సబ్ డివిజన్‌లోని ఎస్సైలను కలిసి కార్మికసంఘం ఎన్నికల నిర్వహణకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట నాయకులు పర్శవేని శ్రీనివాస్, దశరథం, కుమారస్వామి, పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ పనులు నిలిపేయాలి**

**కమాన్‌పూర్:** మండల కేంద్రంలో ఎన్టీపీపీ సీఎస్ఆర్ నిర్మించిన కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న భూమిలో సిద్దిపల్లె గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం చేపట్టానికి బుధవారం పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో పనులు నిలిపివేయాలని కోరుతూ కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మంగళవారం తహసీల్దార్ దత్తు ప్రసాదరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇదే భూమిని గతంలో ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు అంగన్‌వాడీ కేంద్రం నిర్మించుకునేందుకు కేటాయించారు. అదే స్థలంలో సిద్దిపల్లె గ్రామపంచాయతీ భవన నిర్మాణం కేటాయించడం సరికాదని భవన నిర్మాణం చేపట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జీపీ పాలకవర్గ సభ్యులున్నారు.

**పరీక్ష కేంద్రంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ**

**రామగిరి:** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ వరంధన్, ప్లైయింగ్ స్క్వాడ్ పరిశీలించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణితం, బాటనీ, పొలిటికల్ సైన్స్, మిడ్ వైఫరీ పరీక్షకు 231 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈపరీక్షకు సీఎస్‌గా డీఎల్ఎన్ రావు, డీవోగా శ్రీధర్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

**'అవాస్తవాలతో బద్నాం చేయొద్దు'**

**గోదావరిఖని:** రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలు చెబుతూ తమను బద్నాం చేయొద్దని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు సోమారపు సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు బీ–పవర్ హౌజ్ కోసం పోరాటం చేశానని, ఫైల్ ముందుకు కదులుతున్న క్రమంలో టీఆర్ఎస్‌లోకి వెళ్లానని, అప్పటి నుంచి ప్రాజెక్టు గురించి ముందుకెళ్లలేదన్నారు. కౌశిక హరి రాజకీయ లబ్ధికోసం తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఆయన కబ్జాలు, పైరవీలు, మోసాలు తప్ప సాధించేదేమీ లేదన్నారు. సమావేశంలో నాయకులు సోమారపు లావణ్య, బల్మూరి అమరేందర్‌రావు, మాతంగి రేణుక, పాల్గొన్నారు.

**వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**గోదావరిఖని:** ఈనెల 25,26,27 తేదీల్లో మంచిర్యాల జిల్లాలో జరగనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఐ.క్రిష్ణ, నరేష్, మొగిలి, ఎం.దుర్గయ్య, కొమురయ్య, రాంకీ, రవి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం**

**రామగిరి:**మండలంలోని రత్నాపూర్ 7వ వార్డులో సీసీరోడ్ల నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ ప్రారంభించారు. ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలు, అర్అండ్‌బీ రోడ్డు నుంచి లక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**40 ఏళ్ల సంబరాలు**

**పెద్దపల్లిరూరల్:** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎందరికో ఉన్నత విద్య అందిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినర్సయ్య అన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరిపించారు. ప్రొఫెసర్ రాంరెడ్డి చొరవతో మనరాష్ట్రంలో 40 ఏళ్ల క్రితం ఏర్పాటైందన్నారు. ఎంతో మంది మేధావులు, అత్యున్నతస్థాయి ఉద్యోగులుగా ఎదిగేందుకు దోహదపడిందన్నారు. కో ఆర్డినేటర్ శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు**

**కోల్‌సిటీ:** సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు మంగళవారం అధికారులు కార్పొరేషన్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. రెండు యూనిట్లకు 80 మంది దరఖాస్తు చేసుకోగా, ఎంపిక కమిటీ సమక్షంలో సీడీపీవో ఉప్పలేటి పుష్పలత ఇంటర్వ్యూ చేశారు.

## ముందస్తు ఉగాది వేడుకలు


సుల్తానాబాద్ అల్ఫోర్స్‌లో పంచాంగ శ్రవణం


రామగుండం: అంగన్‌వాడీలో ఉగాది వేడుకలు

**రామగుండం:** అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**సుల్తానాబాద్:** పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలతో పాటు అల్ఫోర్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా ఉగాది పండగ ఉత్సవాలు నిర్వహించారు. వేడుకల్లో చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ పాల్గొన్నారు.

**గోదావరిఖనిటౌన్:** స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్‌కిడ్స్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు సాంప్రదాయ వస్త్రాలతో అందరినీ అలరించారు.

**మంథని:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాహెర్ హుస్సేన్, సర్పంచ్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లిరూరల్:** పెద్దపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ నవత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులున్నారు.

పెద్దపల్లిలోని గాయత్రీవిద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకున్నారు. విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ తదితరులున్నారు.

**పాలకుర్తి:**బసంత్‌నగర్ ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ఫ్యూచర్ గ్లోబల్ పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది తెలుగు సంవత్సరాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు జాఫర్‌బేగ్, సత్యం , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు సీఎం సమాధానం చెప్పాలి


మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

**ఓదెల:** టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలతో రాష్ట్రంలో 30 లక్షల నిరుద్యోగులకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాత్తూరి అనిల్ అన్నారు. మంగళవారం ఓదెలలో మాట్లాడారు. ప్రభుత్వ చేతకానితనంతోనే టీఎస్‌పీఎస్సీ లీకేజీ జరిగిందని ఆరోపించారు. ఇట్టి లీకులపై సీబీఐతో విచారణ జరిపించాలని, తప్పుచేసిన వారు ఎంతటివారినైనా వదిలిపెట్టకుండా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. గ్రూపు– 1 పరీక్ష వ్రాసిన ప్రతి అభ్యర్థికి రూ50వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పల్లె ప్రశాంత్, ఉపాధ్యక్షుడు తిప్పారపు హరీశ్, మహిళ కన్వీనర్ శోభ, నాయకులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ అధ్యక్షుడిగా శంకర్

**రామగిరి:** మండలంలోని సెంటినరీకాలనీకి చెందిన బత్తుల శంకర్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం మంగళవారం బత్తుల శంకర్ నియామక పత్రం అందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుండెటి ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశంకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలి


పీస్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ

**యైటింక్లయిన్‌కాలనీ:** ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ సీఐ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. రంజాన్ నెల ప్రారంభం నేపథ్యంలో ముందస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈనెల వచ్చే నెలలో వచ్చే ఉగాది, ఈస్టర్, శ్రీరామ నవమి, రంజాన్ తదితర పండుగలను అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని కోరారు. అన్ని ఏరియాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి ఏలాంటి సమస్యలు ఉన్న డైరెక్ట్ గా పోలీస్ స్టేషన్‌లో సంప్రదిస్తే పోలీస్ శాఖ తరుపున అన్ని విధాలా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో టూటౌన్ రెండో సీఐ అఫ్జలోద్దీన్, ఎస్సైలు, శ్యామ్ పటేల్, కళాధర్ రెడ్డి, పీస్ కమిటీ అధ్యక్షుడు జగన్నాథచార్యులు, ఎండీ ఇస్మాయిల్, హిందు, ముస్లీం, మైనారిటీ, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

### అడవుల సంరక్షణపైనే వన్యప్రాణుల మనుగడ

**రామగిరి:** అడవుల సంరక్షణపైనే వన్యప్రాణుల మనుగడ ఆధారపడి ఉందని అటవీశాఖ సెక్షన్ అధికారి నర్సయ్య అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముత్తారం మండలంలోని పోతారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటితే పర్యావరణ పరిరక్షణకు దొహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి అడవుల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, మాజీ సర్పంచ్ చెల్కల అశోక్, నాయకులు బియ్యని సదానందం, ఫారెస్ట్ బీట్ అధికారి పవన్ కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


### జనచైతన్య యాత్ర జయప్రదం చేయాలి

**కమాన్‌పూర్:** సీపీఎం(ఐ)పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యాత్ర ఈ నెల 25న జిల్లా కేంద్రానికి చేరుకోనున్న నేపథ్యంలో జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్ అవిష్కరించారు. బీజేపీ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై అధిక ధరల భారం మోపిందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జ్యోతి, అరవింద్, రాజ్‌కుమార్, దేవేందర్, వినోద్‌లు పాల్గొన్నారు.

### సంగ్రామ యాత్ర ప్రారంభం

**గోదావరిఖనిటౌన్:** ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి సామేల్ సంగ్రామ యాత్రను మంగళవారం స్థానిక విఠల్‌నగర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. గోదావరిఖని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్లతో, బీజేపీకి వ్యతిరేక నినాదాలతో యాత్ర కొనసాగింది. అనంతరం సామేల్ మాట్లాడుతూ ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3న బీజేపీ రాష్ట్ర కార్యాలయాల ఎదుట ధర్నాలు, 4న రాష్ట్ర రాజధానుల నిర్బంధ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గుండ్ల రాకేశ్, నియోజక వర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్, నాయకులు కన్నూరి రాజ్‌కుమార్,బాబు,కాసిపేట రాజయ్య, ఈదునూరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

### కారుణ్య నియామక పత్రాల అందజేత


నియామక పత్రం ఇస్తున్న జీఎం

**గోదావరిఖని:** సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1లో మంగళవారం కారుణ్య నియామక పత్రాలను జీఎం కె. నారాయణ అందజేశారు. ముగ్గురు డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాంమోహన్, డీజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ రామకృష్ణ, సర్వే అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

**జీఎంను సన్మానించిన సెక్యూరిటీ సిబ్బంది**

చోరీల నివారణలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకమని ఆర్జీ–1 జీఎం కె.నారాయణ పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జీఎంను సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాంమోహన్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.